లేదా అటుతర్వాత జరుగు డ్రాలలో మీరు పాల్గొని పరిశీలించేందుకు ఆహ్వానము
మేము నిర్ణయించిన పద్ధతిలో 21 నవంబరు 1976 వ తేదీన హైదరాబాద్‌లో జరిగే డ్రాలో మీరే డ్రాతీయుటకు అవకాశం ఇవ్వబడుతుంది.



వెంకటేశ్వరా గ్రూపు మొదటి డ్రా 21 నవంబరు 1976 వ తేదీన జైన్ భవన్‌హాల్, ఈడెన్‌భాగ్, రామ్‌కోట్, హైదరాబాద్ వద్ద సాయంత్రం 4-30 గంటలకు తీయబడుతుంది.

కృష్ణా మరియు వెంకటేశ్వరా గ్రూపు సభ్యులందరూ ప్రతినెల 15వ తేదీలోగా తమ నెలసరి వాయిదా సొమ్ము చెల్లించవలసిందిగా కోరబడుచున్నారు. ఈ సొమ్మును కంపెనీ బ్రాంచీలలోగాని, ఆంధ్రాబ్యాంకు బ్రాంచీలో దేనిలోగాని మీ పూర్తి పేరు పాస్‌బుక్ నెంబరు, గ్రూపు పేరు తెలియజేస్తూ చెల్లించండి.

—: అందరికి ఆహ్వానము :—

ఏజంట్లు, సభ్యులు, శ్రేయోభిలాషులు దయచేసి డ్రాలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మనవిచేస్తున్నాము.

డ్రా తీయువద్దతి: ప్రేక్షకులఎదుట మేము డబ్బు/డబ్బులు ఉంచుతాము. 0 నుండి 9 వరకు అంకెలు గల 10 బిళ్లలుపెట్టుపు ప్రతిది చిన్నచిన్న పర్సులలో మూసియుంచబడి డబ్బులో వుంచబడగలవు. డబ్బుగిరగిరా త్రిప్పబడుతుంది. న్యాయమైన్నేతలలో ఒకరుగాని లేక ప్రేక్షకులలో ఎవరైనగాని వచ్చి ఒక కవరును తీస్తారు. ఒకటి తర్వాత ఒకటిగా నెంబర్లు డబ్బు నుండి వస్తాయి. వాటి కలయికే విజేతనెంబరు. మొదటి డ్రాలో మీరుపాల్గొనే బహుమతులు: ఒక బహుమతి రు.10,00 మరియు 500. అదనపుబహుమతులు: రు. 5000 ★ రు, 3500, ★ రు. 250. ఒక్కొక్కటి ఒక బహుమతి. రు.700. రు.500 ఒక్కొక్కటి రెండు బహుమతులు బోనస్ 2000బహుమతులు రు. (10) మొత్తం రు. 34900

లాటరీ వివిధంగా తీసేది ఈ క్రింది చిత్రంలో చూడవచ్చును.

ఎడమవైపు: శ్రీ సుభాష్‌ఘోషి, చైర్‌మన్, మేనేజింగ్‌డైరెక్టర్ గుజరాత్ సేవింగ్స్. సినిమాతారలు: సొనియాసాహినీ, రేహానా సుల్తానా మొ.

గుజరాత్ సేవింగ్స్
హెచ్ ఒ. 518 కల్బాదేవీరోడ్ బొంబాయి—400002. ఫోన్: 310605, 310533, 313458.

గంటల పంచాంగం

1976వ సం. నవంబరు 18 గురువారం శ్రీ సర్వజిత్ సంవత్సర కార్తీక బహుళ ఏకాదశి సా. 10—19, వర్జ్యం రా. 12—52, వర్జ్యం సా. 10—39 ల 12—07 కు.

1976వసం. నవంబరు 19 శుక్రవారం బహుళ ద్వాదశి ఉ. 7—21 ఏప్యా ప్రయాణ దశి రా. 3—59 చిత్రా రా. 10—21 వర్జ్యం సా. 8—02 ల 9—28 కు, వర్జ్యం రా. 3—18 ల 4—43 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ బలరామ సం. కార్తీక బహుళ ఏకాదశి
గురువారం

ఎరువుల వాడకం

ఇటీవలే భారతదేశం యొక్క విదేశ మారకం విలువలు బాగా పెరిగిపోయి ఉండటంచేత యంత్ర సామగ్రి దిగుమతులని తీక్కువ చేసుకోవచ్చునన్న మాదవ ఒకటి చెలరేగింది. ప్రభుత్వం ఈ మాదవ నవి అనుసరించి దిగుమతి విధానాన్ని మార్చుకోవచ్చునని తెలుస్తోంది. యంత్ర సామగ్రి దిగుమతులతో బాటు రసాయనిక ఎరువుల దిగుమతిని కూడా అధికం చేసుకోవాలని కొందరు అంటున్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో ఎరువుల ఉత్పత్తి సుమారు పాతిక లక్షల టన్నుల నుంచి ముప్పయి యేడు లక్షల టన్నులకి పెరగవచ్చునని అంచనాలు వెయ్యబడినాయి. ఎరువుల వాడకం కూడా ఈ మొత్తాలకి అనుగుణంగానే అధికం కావచ్చునని నిపుణులు భావిస్తున్నారు. అయితే, వాడకం కనీసం రెండు రెట్లు పెరగాలని కొందరి వాదం. పెట్రోలు ధరలు పెరిగిన తరువాత అంతర్జాతీయ విపణిలో ఎరువుల వెలలు టన్నుకి సుమారు రు. 180 నుంచి రు. 270 దాకా పెరిగాయి; ఈ పెరుగుదలలు ఫలితంగా వాటి అమ్మకాలు మందగించి ప్రస్తుతం సుమారు రు. 1000 కోటన్ను ఎరువు లభిస్తోందిట. ఈ అదను తీసుకుని ప్రభుత్వం కావలసినంత ఎరువుని దిగుమతి చేసుకోవచ్చునని కొందరి వాదం. ఇప్పటికే ఎరువుల అమ్మకం మందగించి ఉన్నప్పుడు అదనపు మొత్తాన్ని ఏమి చెయ్యాలన్న ప్రశ్నకి సమాధానంగా ఎరువుల అమ్మకాలు, రవాణా మీద ఆంక్షలు తొలగించాలని అంటున్నారు. ఈ సందర్భంలో గమనించదగిన వివరాలు కొన్నిటిని వారు వెలువరిస్తున్నారు. దేశంలోని మూడువందల చిల్లర జిల్లాలలో సుమారు 55 మాత్రమే సగం ఎరువుల కర్కుకి తోడుపడుతున్నాయి. వీటిలో కూడా సుమారు మూడవ వంతు భూభాగం మీదనే ఈ ఎరువు అంతా కర్కు అవుతోంది. అంతేకాక, మొత్తం అమ్మకంలో సగభాగం ఎరువు వాణిజ్య పంటలకి పోతోంది. రైతులకి పక్షమంగా ఎరువుల సరఫరా చెయ్యటం ద్వారా వాడకాన్ని పెంచినట్లయితే ఇదంతా మారి ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతుందని కొందరు అంటున్నారు. అన్ని రకాల ఎరువుల వినియోగాన్ని అధికం చెయ్యటం వలన నష్టం ఉండదు.

అతి వేగంగా పూర్తి అవుతున్న రామగుండం ఎరువుల కర్మాగారం

వ్యవసాయం ప్రధానంగా ఉండే దేశంలో ఎరువుల ప్రాధాన్యతనిగురించి పెరచెప్పక్కరలేదు. అందుకనే, భారత ప్రభుత్వం ఈ పరిశ్రమకి అంత కే లాయిస్తోంది.

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రభుత్వ రంగం సంస్థగా పాపు తాబ్దంకింద నెలకొనింది. మొదటి కర్మాగారం సింద్రిలోనిది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఉత్పత్తి దిగుమతి ఉత్పత్తి విషయంలోనేకాక యంత్రసామగ్రి తయారీ విషయంలో కూడా ఈ సంస్థ ఎంతో సాధించగలిగింది.

పెట్రోలు కొరతని గుర్తించి ఈసంస్థ బొగ్గు మూడి పదార్థంగా వాడి ఎరువులు తయారు చేసే కర్మాగారాల అవసరాన్ని అర్థం చేసుకుంది. రామగుండం, వాల్తేరు కోర్బాలలో ఈలకం కర్మాగారాలున్నా, ఈ ఎరువులు 5.0 లక్షల టన్నుల ఉత్పాదనాలు అదనంగా పండ డానికి తోడుపడగలవు.

రామగుండం కర్మాగారం రోజుకి 3.00 ల. బొగ్గు, 150 ట. నూనె, నీరు (గోదావరి నుంచి) 50 మె. వా. కరెంటు వినియోగిస్తుంది.

పొడిచేసిన బొగ్గు, ప్రాణవాయువు, ఆవిరి—ఇవి కలిస్తే ముడి వాయువు ఒకటి తయారవుతుంది. ఇందులోని కల్మషాలని తొలగించి నత్రజనిని అమోనియా ద్రవరూపంలో వేరు చేస్తారు. యూరియా ని అమోనియా నుంచే తయారు చేస్తారు.

బొగ్గు సింగరేణి కాలరీస్ నుంచి వస్తుంది.

కర్మాగారంలో వేరుగా 150 మందికి ఉద్యోగాలు దొరకటమే కాకుండా పరోక్షంగా మరొక 500 మందికి ఉద్యోగాలు దొరుకుతాయని అంచనా.

ఈ కర్మాగారంలో కార్మికులకి నిర్వహణలో భాగస్వామ్యం ఇస్తున్నారు.

రామగుండం ప్రాజెక్టుకి తగినట్లు పనిని సౌకర్యాలతో ఒక చిన్న నగరం స్థాపించ బడింది.

ఇప్పటికే జరిగిన ప్రగతి—యంత్రసామగ్రి 84 శాతం విద్యుత్ సామగ్రి 90 శాతం సాక్ష్మి యంత్రసామగ్రి 55 శాతం.

రామగుండం సిబ్బంది అంతా ప్రధాని 20 అంశాల కార్యక్రమాని అమలు చెయ్యడానికి కృషి చేస్తున్నారు.

కాకినాడ రేవు అభివృద్ధి

ఆంధ్రదేశానికి ఉన్న 1000 కిలోమీటరుల తీరం మీద ఉన్న చిన్న రేవులలో కాకినాడ రేవు మాత్రమే పని చేస్తున్నది. 1965 లో ఇక్కడ లోతుని పెంచారు. దానితో ఎన్నడేళల రాకపోకలకి వీలు కలిగింది. దీనికి ముప్పయి లక్షల రూపాయలు కర్చు అయ్యాయి. రేవు అభివృద్ధి కొనం ఏభయి వేల చదరపు అడుగుల విస్తీర్ణం గల గోదాములు కూడ నిర్మించారు. మొత్తం గోదాముల విస్తీర్ణం ఒక లక్షా పదిహేను వేల చదరపు అడుగులు. ఇక ఇనుము పంట సరుకు నిలవకి స్టాకింగ్ యార్డు రైల్వే సైడింగ్ కూడ ఏర్పాటు అయినాయి. ఇప్పుడు కాకినాడ రేవుకు నౌకలు మూడు మైళ్ల దూరంలో ఆగవచ్చు. బార్జిని ఏర్పాట్లు మెరుగుపరచబడుతున్నాయి. వార్ఫ్ నిర్మాణం కూడ జరుగుతోంది.

1960—61 లో ఈ రేవు ద్వారా 1,63,918 టన్నుల ఎగుమతి— దిగుమతులు జరిగితే 1975—76 లో ఇది 5,37,942 టన్నులకి పెరిగింది. కాకినాడ రేవు ద్వారా రు. 59 కోట్ల విదేశ మారకం వచ్చింది. ఆరు నెలల కాలంలో ఇక్కడికి 70 నౌకలు వచ్చాయి. వీటిలో 25000 ట. బరువు తీసుకుపోయేవి కూడ ఉన్నాయి. కేంద్ర ఎక్సయిజుశాఖకి సుంకాలు రు. 4 కోట్ల వచ్చాయి. ఇక్కడ 350 మత్స్య యాంత్రిక నావలు పని చేస్తున్నాయి. 11 లక్షల కి.గ్రా. లోయ్యలు (5 కోట్ల రూపాయల విలువ కలవి) పట్టుకోవటం జరిగింది.

అభివృద్ధి ఇంకా జరగవలసి ఉంది. నౌకలు మైలు దూరంలోకి వచ్చే ఏర్పాట్లు చెయ్యాలి. కొన్ని వందల కోట్ల కర్చు కావలసి ఉండవచ్చు. నౌకలుపోడ సమీపంలో ఒక వారధి కడితే బాగా ఉంటుంది. దీనికి తగిన సన్నాహాలు మొదలయినాయి. కేంద్రమంత్రి శ్రీ శీలన్ తంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వారధి పద్దకు నాలుగు కిలోమీటరుల లోడ నిర్మాణం చేయించారు. వారికీ, రవాణాశాఖ మంత్రి శ్రీ వెంకటరావుకీ జిల్లా ప్రజలు ఋణపడి ఉన్నారు.

పి. ఎల్. కుక్రేజా

(ఫెర్టిలైజర్ కార్పొరేషన్ రామగుండం డివిజన్ జనరల్ మేనేజరు)

ఇది ప్రపంచంలో కెల్లా పెద్ద బొగ్గు—ఎరువుల కర్మాగారం. దీనిని నెలకొల్పినికి రు. 160 కోట్లు అవుతుంది. 1977 చివరికి అందులో దినానికి 900 టన్నుల అమోనియా 1500 టన్నుల యూరియా తయారవుతాయి.

ఎం. ఎస్. సంజీవరావు

(పార్లమెంటు సభ్యుడు)

బంగారు బొమ్మలు ప్రారంభోత్సవం

హైదరాబాదు, నవంబరు 16: జగతి ఆర్ట్ పిక్చర్స్ బంగారు బొమ్మలు చిత్రానికి అన్నపూర్ణా స్టూడియోలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కెమెరా స్విచ్ చేశారు. ఆర్థిక సమాచార శాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి తొలిషాట్ క్లాప్ కిట్టారు.

ఈ చిత్రానికి కథ, దర్శకత్వం శ్రీ పి. ఎ. రాజేంద్రప్రసాద్. వాయికోవాయికులు మంజల, రాగేశ్వరరావు. నృత్య దర్శకత్వం పిఠాపాల, నృత్య గ్రహణం ఎస్. వెంకటరత్నం.

జైపూర్, నవంబరు 17: 42వ రాజ్యాంగ సవరణ బిల్లును రాజస్థాన్ శాసనసభ నోటి వోటుతో ధృవీకరించింది. హర్యానా విధాన సభ కూడా సవరణ బిల్లును పార్లమెంటు ఉభయసభలూ ఆమోదించిన రీతిలో ధృవీకరించింది.

చిత్ర విచిత్రం

పి. సి. రెడ్డి "పల్లెసీమ"

గ్రామీణ వాతావరణానికి సంబంధించిన చిత్రాలను తీయడంలో దిట్ట అని పేరుతెచ్చుకున్న దర్శకుడు పి. సి. రెడ్డి నిర్దేశకత్వంలో తయారైన మరో పల్లెటి బ్యాక్‌గ్రౌండ్ చిత్రమే శ్రీదేవీఆర్ట్‌పిక్చర్స్ వారి "పల్లెసీమ" చిత్రం.

విడదలవారు, మైపాడు మనుష్యుగ్రామా లలో చిత్రీకరించబడిన "పల్లెసీమ" చిత్రం అతిస్వల్ప కాలంలో పూర్తయి, విడుదలకు సుస్తాత్తైంది. వంచన, కుట్ర, ద్రోహం, వీటి నిబ్బంధన గ్రామీణ వాతావరణంలో ఎలాంటి పరిణామాలను సృష్టిస్తోంది? వాటి తాకిడికి తట్టుకోలేక ఎందరో తాళ్ళి నలిగి పోతుంది? ఎందరి బ్రతుకుల్లో బడబాగ్ని చెలరేగుతుంది? అనే విషయాలను పాత్రల రూపంలో వ్యక్తీకరిస్తూ, నిర్మింపబడిన చిత్రమే "పల్లెసీమ", పల్లెటి పైర్లలో తరుతరాలనే పల్లెసీమలో పరోక్షంగా ప్రవర్తిల్లే దుష్టశక్తులు ఎన్ని ఘోరాలను సృష్టిస్తున్నాయో స్పష్టం చేయుచుంది "పల్లెసీమ" చిత్రం.

జయసుధ, సత్యనారాయణ, రాధాకృష్ణ, అన్నపూర్ణ, గిరిబాబు, లక్ష్మీకాంతమ్మ, జేజమ్మ, పల్లెటూరి రంగనాథ్, శ్రీధర్, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, ఈశ్వరరావు, విద్యాసాగర్, సుబ్బరాయశర్మ, పద్మనాభం, సుత్తివేలు, పద్మనాభం, సంపూర్ణేశ్వరరావు మొదలైనవారు ప్రధాన పాత్రలను పోషించిన ఈ చిత్రానికి మాటలు కాలం, సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా రాశారు. ఆచార్య ఆత్రేయ పాటలు రాశారు. సంగీతం సత్యం సమకూర్చారు. ఎడిటింగ్ కోటగిరి వేంకటేశ్వరరావు నిర్వహించారు. ఫోటోగ్రఫీ సి. నారాయణరావు, కళ కిరణ్ నిర్వహించారు. ఈ చిత్రం కథ, దర్శకత్వం సమకూర్చిన "పల్లెసీమ" చిత్రానికి పి. బలరామరెడ్డి, యస్. పరంధామరెడ్డి నిర్మాతలు. పి. కొండారెడ్డి, బి. రామసుబ్బారెడ్డి సహ నిర్మాతలు. ఈ చిత్రం అన్నపూర్ణ ద్వారా విడుదలవుతుంది.

—శ్రీ విభాకర్

కోస్తా ఆంధ్రలో వృద్ధుల నిలోధానికి బృహత్ పథకం

(అంధ్రజ్యోతి ప్రతినిధి)

మంగళగిరి, నవంబరు 16: వికలాంగులు, వృద్ధులు కొనసాగించుకునే విధ్యార్థులకు ఆర్థికంగా ఆదుకోవటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది. ఈ పథకం ప్రకారం కోస్తా ఆంధ్రలో ఉన్న ఆరు జిల్లాలలోని పేదలకు ఆర్థికంగా ఆదుకోవటానికి ఈ పథకం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నారు. ఈ పథకం ప్రకారం ఒక్కొక్క జిల్లాకు 4 వేల కోట్లు చొప్పున ఆరు జిల్లాలకు రు 110 కోట్లు, హైదరాబాద్ డివిజన్ కు 80 కోట్లు ఇస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు స్మగ్లర్లు ఇప్పుడు కొత్తగా డిటెన్షన్ చేయబడినారని, రాజమండ్రికి చెందిన బాబాలాల్ షా మటుకు ఇంకా తప్పించుకుని తిరుగుతున్నాడని ఆయన అన్నారు.

హెల్మెట్లు మినహా వీటు కోస్తా జిల్లాలలో గత ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు రు 22 లక్షల విలువ చేసే అక్రమ రవాణా సరుకులు పట్టుకోబడినట్లు ఆయన తెలిపారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ విజయవాడ, విజయనగరం, కొంత వరకు అనంతపురి అక్రమరవాణా వస్తువుల ముఖ్యంగా బంగారం కొనుగోలుకూ ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని అనకాపల్లి పట్టణం కలకత్తా మొదలయిన చోట్లకు అక్రమ రవాణా సరుకుల చేరవేతకు ముఖ్యమైన పిఱలిగా ఉంటున్నదని, స్మగ్లర్లతో సంబంధాలకు హైదరాబాద్ విజయవాడ బందరు అనువుగా ఉన్నాయనీ, విశాఖపట్నం, కాకినాడ, బందరు అక్రమ రవాణాదారులకు అనువైన పోయాయని ఈ లోపున ఒక్క బందరును అక్రమ రవాణాదారులు ఆశ్రయించారని అన్నారు.

త్రాన్స్‌ఫార్మర్‌పై పిడుగు: చిత్తూరుజిల్లాలో చీకటి

చిత్తూరు, నవంబరు 17: చిత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని 100 ఎం. ఇ. త్రాన్స్‌ఫార్మర్‌పై బుధవారం 12 న పిడుగు పడి భారీ నష్టాన్ని కలిగించింది.

20 లక్షల రూపాయల వరకు ఈ పిడుగుపాటువలన నష్టం కలిగిందని అంచనా వేశారు. ఈ ప్రమాదం కారణంగా గత 3 రోజులుగా చిత్తూరు జిల్లా అంతా విద్యుత్ ప్రసారం నిలిచిపోయింది. తిరుపతి, మదనపల్లి, చిత్తూరు, పలమనేరు మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగాయి. నిన్నటికి కొన్ని చోట్ల విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడినప్పటికీ అంతటా పునరుద్ధరించబడలేదు. సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ జోగారావు, డి. ఇ. శ్రీ ఎం. ఎస్. రెడ్డి ఇతర అధికారులు అహోరాత్రులు విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు కృషి చేస్తున్నారు.

డాక్టర్ రామ్, కె. వేపా

హైదరాబాదు, నవంబరు 17: డాక్టర్ రామ్ కె. వేపా సోమవారంనాడు రాష్ట్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

అత్తమామల బాధపడలేక 16 ఏళ్ళయువతి ఆత్మహత్య

వెంకటగిరి, నవంబరు 17: ఇటీవలే వివాహం చేసుకున్న నెలాల ఇంద్రమ్మ అనే 16 ఏళ్ల యువతి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈమె వెంకటగిరి తాలూకా నల్లపాడు గ్రామానికి చెందినది. పూరికి ఒక మైలు దూరంలో ఉన్న విమ్మతోటలోని నూతిలో శవం కనిపించింది. శవాన్ని వెంకటగిరిలోని ప్రభుత్వ ఆస్పత్రికి పరీక్షనిమిత్తం పంపారు. ఆత్మహత్య మరి పేరు భరించలేక, ఈమె ఆత్మహత్యచేసుకున్నట్లు భావిస్తున్నారు.

తోలు

గోదావరి ఖనిలో పంతుళ్ళ యిక్కట్లు

ఆర్యా, గోదావరి ఖని పారిశ్రామిక పట్టణంలో దాదాపు వందమంది ఉపాధ్యాయులు పని చేయుచున్నారు. యిట్టి ప్రాంతంలో ప్రభుత్వం పాఠశాలలుతెరచి పంతుళ్ళను నియమించడమో లేక జదిలీ చెయడమో జరుగుతుంది. వారు 50 వేంకుపైగా జనాభాగల యిచ్చటయిండ్లు అద్దెకు దొరకక బాధయుము అవస్థలు పడుతున్నారు. కార్మికుల పిల్లల చదువు కొరకు పంతుళ్ళు వస్తే ఆటం సింగరేణి యాజమాన్యం వారుగావి యిండ్లు ప్రభుత్వం వారుగావి యిండ్లు వసతులు కల్పించరు.

ఈ ప్రాంతాన్ని 'ప్రాజెక్టు ఏరియా' గుర్తించి యింటిఅద్దె మంజూరుకు ప్రభుత్వం ముందుకు రావలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎం. నిజాముద్దీన్, బల్లకిస్సు, గోదావరి ఖని.

కుటుంబ నియంత్రణ-ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు

ఆర్యా. కుటుంబ నియంత్రణా శస్త్రచికిత్స చేయించుకున్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు జి. ఓ. ఆర్. టి. నం. 9423 ప్రకారము ఒకరు లేక ఎద్దరు పిల్లలున్న వాళ్ళకి 'రెండు ఎడ్వాన్సు ఇంక్రిమెంట్లు' యిద్దరికి పైబడి పిల్లలున్న వాళ్ళకి "ఒక ఎడ్వాన్సు ఇంక్రిమెంటు" మంజూరు జరుగునని కుటుంబ నియంత్రణ చికిత్స ప్రోత్సాహక ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

పదవ ప్రభుత్వ ఉత్తర్వులలో శస్త్రచికిత్స చేయించుకోక పోవటానికి అనిష్టమైనట్లయితే అనిష్టమైనట్లు రాయున్నది. అయితే ఉత్తర్వు తేది నుండి యిది వర్తిస్తుందా" లేక, యింతకుముందు కూడ పైరైజేపనీ అయిన ప్రభుత్వ ఉద్యోగస్తులకు వర్తిస్తుందా లేదా అన్నదాంట్ల పైభాగి గలదు. సందేహాన్ని తీర్చగలరు.

అరంగి చలపతి, ఆఫీసు జీపరు, ఎ.సి.టి. యూనిట్, ఇచ్చాపురం సమితి ఎం. పి. టి. యూనిట్ శ్రీకాకుళం జిల్లా.

సందనపల్లె అవసరాలు

ఆర్యా, మా గ్రామము కర్నూలు—ఆత్మకూరు రోడ్డులో కర్నూలు నుండి 5 కి.మీ. దూరములో వున్నది. ఇచ్చట సుమారు 40 హరిజన, 30 సుగాలి, 40 వెనుకబడిన కులముల కుటుంబములు కలవు. మా గ్రామమునకు కనీస కిరాణములు లేక చాల బాధపడుచున్నాము.

పరిజన, గిరిజన, వెనుకబడిన కులముల వారికి ఇంటి స్థలముల పట్టాలు యిచ్చి యుండ్లు కట్టించి యివ్వవలెను. భూములు లేని వారికి వ్యవసాయ భూములు యిప్పించవలెను.

పాడి పశువులకు, ఒంటి ఎద్దులను కొనుటకు బాంకుల ద్వారా తక్కువ వడ్డీ సులభ వాయిదాలలో తీర్చు పట్లు బాకీలు యిప్పించవలెను.

మా గ్రామము, దగ్గర నివసించుచున్న వారికు నీటి వసతి కల్పించి నీరు తెప్పించుటకు పీటు కల్పించవలెను.

మా గ్రామ విద్యార్థులు, ప్రజలు, కర్నూలుకు—పోయి వచ్చుటకు పీటీ బస్సును ఏర్పాటు చేయవలెను.

హరిజన, గిరిజన విద్యార్థులకు మధ్యాహ్న భోజనము, శుచిత దుస్తులు, పుస్తకములు, పలకలు యిప్పించవలెను.

కర్నూలు— ఆత్మకూరు రోడ్డు నుండి మా గ్రామమునకు పూర్వము వేసిన రోడ్డును, రెడబ్బు చేసి గుంటలు పూడ్చి, బిడీ లను రిపేరు చేయించవలెను.

టెలిఫోను సౌకర్యము కలిగించవలెను.

స్త్రీలకు మరుగు దొడ్లను నిర్మించవలెను.

ఉసేరయ్య, కన్నీనరు, నందనపల్లె, హరిజన సంఘము.

రెండు కృష్ణా జిల్లాలు

ఆర్యా, విజయవాడ, గన్నవరం, నూజివీడు, తిరువూరు, వందిగామ, జగ్గయ్యపేట, మైలవరం తాలూకాలలో విజయవాడ కేంద్రంగా పశ్చిమకృష్ణా జిల్లా ఏర్పరచాలి.

జిందంరు, దివి, గుడివాడ, కైకలూరు, నిడమర్రు, పామర్రు తాలూకాలలో జిందంరు కేంద్రంగా తూర్పు కృష్ణాజిల్లాని ఏర్పరచాలి.

కాపూరి వెంకటసుబ్బారావు, కవుతరము, గుడివాడ తాలూకా, కృ.జి.

మాజీ పంచాయతీ సభ్యులకి పింఛను

ఆర్యా, కేంద్ర మాజీ సభ్యులకు కానీ సభ్యులకు చేసినట్లే పంచాయితీ సమితి సభ్యులకు కూడ పింఛను ఏర్పాటు చెయ్యాలి.

చింద పీ రాజు, ముదునూరు గ్రామ పంచాయితీ మాజీ సభ్యులు (కృ. జి.)

పరీక్షలకి బాచిలు

ఆర్యా, తెలుగు టయిపు రయిటింగ్ పరీక్ష బాచిలని 12 బాచిలుగా చెయ్యాలి. ఇప్పుడు మూడు రోజులలో తొమ్మిది బాచిలని మార్చి చేస్తున్నారు. మారుమూల వసల అందరికీ ప్రయోజనాలు ఉంటాయి హాయ్యరు గ్రేడు బాచిలని ఆరు పెంచి తొమ్మిదికి పెంచాలి. ఇదీ పనికి వచ్చే సంస్కరణ కాగలదు.

బి. శేషాచలం, ప్రిన్సిపాలు, శ్రీ వెంకటాచలపతి పార్టు టైపు, టయిపు రయిటింగ్ ఇన్‌స్టిట్యూట్, 40—860, కె. ఎ. ఆర్. భవన్, కర్నూలు.

తారు రోడ్లు

ఆర్యా, మా చెన్నూరు తాలూకాలో తారు రోడ్లు వేస్తున్నారు కాని బాగా వెయ్యటంలేదు. కంకర పలువన పడుతుంది. వర్షమొచ్చినికి కష్టంగా ఉంటుంది. ప్రభాకరరావు నవకంట, 11—19 గోదావరి రోడ్, చెన్నూరు (అదిలాబాదుజిల్లా.)

ఆకాశవాణి

బుధవారం 18-11-76

హైదరాబాదు-ఎ

ఉ. 6—10 భక్తిరంజని : నిత్యం, ఇందుమతీదేవి కృతులు 8—25 నల్గొండ జిల్లా సమాచార లేఖ 8—30 కర్ణాటక సంగీతం.

మ. 11—45 ఉన్నత పాఠశాలకు చక్రపాణి శివాజీ 9వ తరగతి విద్యార్థులు సాంఘికశాస్త్ర పాఠం 12—05 ప్రాథమిక పాఠశాలలకు మావూరి రైతు 12—40 కార్మికుల కార్యక్రమం 1—20 పాడినంట 1—30 గ్రామజీవితం.

సా. 5—30 సంస్కృత పరిచయం 5—45, రా. 8—15 సంగీత సుధ జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం : గాయం 6—35 గ్రామసీమలు : మారుతున్న గ్రామీణ జీవితం 7—15 ఇల్లు— వాకిలి 8—00 గాండీజీ కలలు కన్న భారతదేశం — నాటిక రచన: టి. ఆర్. జి. కె. విఠల్ 8—45 జానపద లహరి 9—30 శ్రీకృష్ణ శతోధారం— నాటకం, రచన, సమర్పణ : కె. వీరంజనేయ.

హైదరాబాదు-బి

ఉ. 9—05, రా. 9—00 వెంకటేష్ గీత మంది : వేణువు.

మ. 1—45 వాద్యసంగీత్ 2—00 ఫ్రీమ్యాగజీన్ 2—30 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 2—50, రా. 8—35 సుగమ్ సంగీత్.

సా. 8—05 అజ కా నాటక్ 8—25 క్లాస్సీయ సంగీత్ 9—30 పైరంగ్.

యువవాణి

ఉ. 7—05 కర్ణాటక సంగీతం 7—20 పాశ్చాత్య సంగీతం 7—50 రేడియో కళాకారుల గ్రామీణ జీవితంపై విజ్ఞానశాస్త్ర ప్రభావం ఎం. ఎస్. చారి ప్రసంగం, చిత్రసీమ 8—30 యూనివర్సిటీ కే తల్వా కేలియో.

సా. 5—30 ఉర్దూ కార్యక్రమము 6—10 కర్ణాటక సంగీతం 7—05 పల్లెపట్ట కదిలి కార్యక్రమం సమర్పణ : కాసిగియువజన మండలి సభ్యులు, చిత్రసీమ, క్రీడలోకం.

విజయవాడ

ఉ. 6—15 భక్తిరంజని : సత్యనారాయణస్వామి కీర్తనలు నన్నయ్య గీతాలు 7—30 సంగీత శిక్షణ (జానియర్లకు) 7—45 ఒక్కొక్క మెట్టు సమర్పణ : కొకా సంజీవరావు 8—30, మ. 12—05 మారుటూరు వెంకటేశ్వర్లు, మారుటూరు సామవతి : వాద్యసంగీతం యుగళం.

సా. 5—45 అయ్యలూరి కృష్ణన్: గాయం 6—30 యువవాణి : వి. సుశీల : వయోలిన్ సైన్సు క్లాసు, సినిమా పాటలు 7—15 పంట సీమలు.

కడప

ఉ. 6—10 భక్తిరంజని : శ్రీరామచంద్ర మంగళాష్టకం, త్యాగరాజ, పురందరదాస కీర్తనలు 6—40 సుభాషితాలు 7—30, మ. 12—05 కర్ణాటక సంగీతం : ఎ. ఆర్. లోకయ్య : క్లారినెట్ 8—30 చిత్రమంజరి మ. 1—00 చిత్రలహరి.

సా. 5—45 మధుమస్తుగా 6—05 స్థానిక ప్రకటనలు 6—50 రాయలసీమ ధరలు 7—15 పాడిపంటలు రైతుల ప్రశ్నలకు జవాబులు జవహరిపంటల చిత్రవాలు— పి. వి. రంగారెడ్డి తో పరిచయం 8—15 ప్రజాఖిలల ద్వారా దేశ పోషణం— ప్రసంగం సంగీత కార్యక్రమాలు హైదరాబాద్ వారి

మద్రాసు-బి

మ. 1—30 మహిళా మండలి: స్త్రీల కార్యక్రమం— పిల్లల పెంపకం, ప్రజల్లో సమస్యలు, చర్చ : పాల్గొనువారు : డి. ఎం. విజాసిరీరెడ్డి, నరసమ్మ, చెతి పనులు వృత్తిగా చేసే స్త్రీలకు ప్రభుత్వ సహాయం బి. లలిత ప్రసంగం, క్రీడారంగం : స్త్రీలు తుపాకీ కాల్పులంలో ప్రావీణ్యం : ఎ. లలిత, టి. కె. వరలక్ష్మితో పరిచయం.

నక్షత్రఫలం

18-11-76 గురువారం

శ్రీ సం. 1898 కార్తీక మాసం 27

మేషం :— రాజకీయ వ్యవహారాల్లో క్రమ కలుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి.

వృషభం :— వ్యాపారంలో అధికం బాగుంటుంది. సంతానానికి శుభ్రసంతోషాలు లభిస్తాయి.

మిథునం :— మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం :— అధికారుల వలన ఇబ్బందులేని వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

సింహం :— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుస్తుంటారు. రావలసిన డబ్బు అందుతుంది.

కన్య :— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధుమిత్రులను కలుస్తుంటారు.

తుల :— ప్రయాణంలేని క్రమ కలుగుతుంది. సామాజిక వ్యవహారాల్లో నష్టం రాగలదు.

వృశ్చికం :— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

ధనుస్సు :— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండ నెరవేరతాయి.

మకరం :— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా సాంకేతికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కుంభం :— వృత్తిలో తొందరపాటు వద్దు. ఇతరులని నమ్మడం తగదు. చిరాకులకు లోనుకాగలరు.

మీనం :— ప్రయాణవంగల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

-మహేష్]

చిత్రసమీక్ష:

హేరా ఫేరీ

అమితాబ్‌బచ్చన్, వినోద్‌ఖన్నా, సైరాబాను, మల్లికాసారాభాయ్ నటించిన ఆగ్రహశేత నటనర్గం పలాలీగా నటించిన ఆమ్రపాలి యాక్షన్ చిత్రమిది. కృష్ణన్‌లాల్ ఈ చిత్ర కథ ఇది. విజయ్, అజయ్‌లు బాగా తెలుసుకున్న ఉద్యోగాలు దొరక్క నిస్సహాయులు గురిలయంవవారు. ఈ నిస్సహాయ అత్మ హత్యకు పాల్పడబోయిన అజయ్‌ని విజయ్ నివారించిన క్షణం నుంచి వారిద్దరూ మంచి మిత్రులవుతారు. అయితే వేరువేరు దిక్కులకు అడ్డుతగులుతూ, ఆ లోకంలో తిరుగుతున్న ఈ ఇద్దరు మిత్రులపైనా పోలీస్ కమీషనర్ ఖన్నా కన్నువేసి వుంటుతాడు. పైకి చలాకిగా తిరిగే ఈ ఇద్దరుమిత్రుల జీవితం వెనుక విషాద తరిత్ర వుంది. తండ్రి హత్యకు గురి కావడం, తల్లి మతిస్థిమితం తప్పడం అప్పన్నలాలు కావడంతో వ్యథిత హృదయుడైన విజయ్, తన తండ్రిని హతమార్చిన హంతకుని కనుగొనాలనుకుంటాడు. ఆదివిధంగా తలిదండ్రులకు దూరమై ఒంటరి జీవితం గడుపుతున్న అజయ్‌కి విజయ్ సాహచర్యం ఒక వరప్రసాదమవుతుంది. అయితే ఒక లోగా అజయ్‌తండ్రిని అంటూ ఒక వ్యక్తి తనకు తండ్రిని పరిచయం కావడం, ఆ వ్యక్తే తనతండ్రిని హతమార్చాడన్న నమ్మకం విజయ్‌కి ఏర్పడడం, దరిమిలా అజయ్—విజయ్‌ల మధ్య స్పర్థలు ఏర్పడడానికి దారితీస్తుంది. అక్కడ నుంచి మంచి సస్పెన్స్‌తో సాగిన చిత్రం చివరలో విజయ్ తండ్రిని హతమార్చిన వ్యక్తి ఎవరో తెలియడం, మళ్ళీ ఇద్దరు మిత్రులు కలవడం జరుగుతుంది.

ప్రకాశ్‌మెహ్రా దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్రానికి కల్యాణ్‌జీ ఆనంద్‌జీ సంగీత దర్శకత్వం నిర్వహించారు. ఆంధ్రలో శ్రీ వెంకటరమణ పిక్చర్స్ ద్వారా విడుదలైన ఈ చిత్రం యాక్షన్ చిత్రాలను అభిమానించేవారికి తప్పక నచ్చుతుంది.

— గాంధి.

ఇన్‌స్పెక

సింగరేణి బొగ్గుగనులలో ఉత్పత్తి పెరుగుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 17: సింగరేణి గనులలో 75—76 లో ఆక్రమించబడిన 1179 వేల టన్నుల ఉత్పత్తి పెరిగినదని బుధవారం కాపన పత్రికలకు సమర్పించిన వార్షిక నివేదికవల్ల తెలుస్తోంది. 75—76 లో ఉత్పత్తి 7358 వేల టన్నులు. అమ్మకాలు 74—75 లో 3791.69 లక్షలు వుండగా 75—76 లో 5258.42 లక్షల రూ. లకు పెరిగినవి. వాగన్ల సరఫరా గనుల ఉత్పత్తి కలంగానే ఉన్నది. ఇల్లెందు, మణుగూరు, గోలేటి, రామగుండం, రామకృష్ణాపురం ప్రాంతాల్లో ఆదనపు ఖనిజాలు లభించినవి.

అయిదవ ప్రణాళికలో విస్తరణ కార్యక్రమాన్ని అమలు చేయడంలో కంపెనీ 120 లక్షల టన్నుల వరకు ఉత్పత్తిని పెంచవలసి వున్నది. దానికి అర్హై కోట్ల రూ. లు ఖర్చు కాగలదు. అయితే భారత ప్రభుత్వం సింగరేణి బొగ్గుగనుల ఉత్పత్తి అయితే ప్రణాళికలోనికి 100 టన్నులకే ఉండాలని ఆదేశించినది. ఖర్చు కోట్ల రూ. లు అవుతుందని అంచనాలు మార్చి బడినవి.

ఆహారపదార్థాల్లో కల్తీ: 15 మందికి శిక్ష

ఖమ్మం, నవంబరు 17: ఆహార వస్తువుల్లో కల్తీ, ముప్పుగల రకాలైన నేరాలకుగాను 'పబ్లిక్ మరియు ఎస్టాబ్లిషిమెంట్' చట్టం క్రింద 17 కేసులను ఖమ్మంలో ఇటీవల నమోదు చేయడం జరిగిందని వీరంధరివి ఖమ్మం మేజిస్ట్రేట్ కోర్టులో ప్రజరు పరచగా 15 కేసులో నేరస్థులకు ఒక్కొక్కరికి 15రూలనుంచి 50 రూపాయల వరకు జరిమానా విధించబడినదని ఖమ్మం పట్టణ లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారి శ్రీ డి. ఆర్. మూర్తి ఫలితాన్నిచ్చారు. ప్రభుత్వం ఆక్రమణల్యల నిరోధానికి కఠినంగా వ్యవహరించి, చట్టబద్ధంగా వ్యవహరించి, నిత్యావసర వస్తువుల సరఫరాలో ప్రజలకు చిత్తశుద్ధితో తోడ్పడునందిగా వర్తకులకు అయన విజ్ఞప్తి చేశారు. (స్వ.వి.)

స్వాతంత్ర్య యోధుడు శ్రీ కృష్ణారెడ్డి మృతి

కొల్లాపూర్, నవంబరు 17: ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు శ్రీ జి. కృష్ణారెడ్డి మంగళవారం పెద్దగట్టు ఇక్కడి మరణించారు.

ఈయన శ్రీ ఎస్.జి. రంగనాయకి వారికి తండ్రి. కొంతకాలం ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు. వీరి భార్య, ఒక కూతురు, కొడుకు ఉన్నారు.

ఖమ్మం, నవంబరు 16: రాష్ట్రంలో రెండవ రెడీమేడ్ దుస్తుల తయారీ కేంద్రాన్ని త్వరలో ఖమ్మంలో యేర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం సంకల్పించినట్లు చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు ఈ జిల్లా సహకార వస్త్రోత్పత్తి సిబ్బందికి ప్రకటించారు.

నగర వార్తలు

అశోకనగర్‌లోని సిటీ సెంట్రల్ లైబ్రరీలో ఇవాళ సాయంత్రం 6 గం.కు 9వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కవి సమ్మేళనం ఏర్పాటు చేయబడింది. నవ్యసాహితి సమితి అధ్యక్షుడు శ్రీ వి. నారాయణరావు అధ్యక్షత వహిస్తారు. కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ నరేంద్రలాల్ ధర్ ప్రధాన అతిథిగా పాల్గొంటారు.

మధ్యనిషేధ ప్రచార వారోత్సవం సందర్భంగా ఈరోజు సాయంత్రం 6 గం.లకు కుర్మాగూడ (అసిఫ్‌నగర్)లో బహిరంగసభ ఒకటి జరుగుతుంది. దీనిని మాజీ గవర్నరు శ్రీ అక్బర్ అలీఖాన్ ముఖ్యఅతిథిగా సభలో పాల్గొంటారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అభిలభారత జానపద కళాకారుల ఉత్సవాన్ని గురువారం సాయంత్రం 6 గం.లకు కళా భవన్‌లో ప్రారంభిస్తారు. విద్యామంత్రి శ్రీ పండితి వెంకటస్వామిరావు సభకు అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్ర విశాంతి ఉత్సవాల సందర్భంగా పశుసంవర్ధక శాఖవారు ఈ రోజు సాయంత్రము 4 గం.లకు ఎన్టీఆర్ స్టేడియంలో పశుసంవర్ధక దినోత్సవాన్ని జరుపుతారు. గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి శ్రీ పరకాల శేషావతారం ముఖ్యఅతిథిగా కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డి. సి. కృష్ణారావు సభకు అధ్యక్షత వహిస్తారు.

కీసరలో పైనీర్ స్కూల్‌లో జరుగుతున్న కళా సాగరం 9వ సాంస్కృతికోత్సవాలలో గురువారం సాయంత్రం 6.15 గం.కు "అవర్ గతకు వయసు వందు నిట్టలు" అనే నాటకం ప్రదర్శన జరుగుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు జూబ్లీ ఖాన్‌గూడ నివాస గృహ కాలనీకి ఈరోజు ఉదయం 10 గం.కు ప్రారంభోత్సవం చేస్తారు.

ఎ. బి. ఆఫీసు రోడ్డులో సాధారణ సమితి రంధని అధ్యర్యాన తరోజు శిలాసంధ్రం 5.30కు డి. బ్లాక్‌లో శ్రీ పరిందర్ ఉపన్యాసాధ్యాయ ఆధునిక సాహిత్య రీతులపై ఉపన్యసిస్తారు.

హోమ్‌సైన్స్ కళాశాల రాష్ట్రావతరణోత్సవాల సందర్భంగా 18, 19, 20 తేదీలలో 'గార్డెన్ ఫీట్' జరుపుతోంది. రోజూ సాయంత్రం 4—6 గంటల మధ్య అందరూ వెళ్ళి చూడవచ్చు.

కాననబ సమావేశం నిరవధికంగా వాయిదా

హైదరాబాదు, నవంబరు 17: ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశం బుధవారం మధ్యాహ్నం నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యాంగం 42 వ సవరణను ధృవీకరించడానికి రెండు రోజులపాటు జరిగిన ఈ ప్రత్యేక సమావేశంలో 7 బిల్లులను కూడా సభవారు ఆమోదించారు.

పెనుగొండలో రిస్టు వాచీలు కూర్చే కర్మాగారం

హైదరాబాదు, నవంబరు 17: అనంతపురం జిల్లా పెనుగొండలో నిడిభాగాలను కూర్చి రిస్టు వాచీలు తయారు చేసే అనుబంధ పరిశ్రమను ప్రారంభించేందుకు భారత ప్రభుత్వం అంగీకరించింది.. ఇందువల్ల దుర్భిక్ష ప్రాంతమైన ఈ జిల్లాలో 150 నుంచి 200 మందికి మహిళలకు ఉద్యోగాలు లభిస్తాయి.

రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ బెంగుళూరులోని సెంట్రల్ స్టాన్ మెషీన్‌టూల్స్ కర్మాగారం సమిష్టిగా ఈ పరిశ్రమను ఏర్పాటు చేస్తాయి.

1980 నాటికి కోటి రిస్టు వాచీలు ఉత్పత్తి చేసేందుకు పిలుగ దేశంలో 16 వేరు వేరు ప్రాంతాలు రిస్టు వాచీలు తయారు చేసే కర్మాగారాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశించినట్లు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఎ. వి. పట్టాభి మంగళవారం నాడు తుంకూరులో జిల్లా పారిశ్రామికుల సమావేశంలో ప్రసంగిస్తూ తెలియచేశారు.

తుంకూరు జిల్లాలో ఏటా 20 లక్షల రిస్టు వాచీలు ఉత్పత్తి చేయగల కర్మాగారం ఒకటానిని హెచ్. ఎం. టి. నెలకొల్పగలదు.

ప్రభుత్వ వ్యాపారసంస్థ వ్యాపారం వెయ్యికోట్లు

కర్నూల్, నవంబరు 17: ప్రభుత్వ వ్యాపార సంస్థ సాగిస్తున్న ఎగుమతి దిగుమతుల వ్యాపారం వెయ్యి కోట్ల ఆయింటనియాసంస్థ జనరల్ డైరెక్టర్ శ్రీ సి. సేథ్ యిక్కడి విలేకరులతో చెప్పుకొచ్చారు.

వివాహం

హైదరాబాదు, నవంబరు 17: దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరు శ్రీ కె. ఎస్. రాజన్ కుమార్తె సౌభాగ్యవతి మక్కువకు శ్రీ ఎస్. రామకృష్ణన్‌తో బుధవారం ఆదయం వివాహం వైభవంగా జరిగింది. లగ్నానికి, సాయంత్రం పట్నాగానికి పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

పిల్లలు పుట్టేందుకు మంత్రం,మందులు: పోలీస్ హెచ్చరిక

హైదరాబాదు, నవంబరు 17: పిల్లలు కలగడానికి చిట్కా చెబుతానని పూరు జిల్లాకు తీసుకెళ్లి మాయ మంత్రంచేసి మానభంగాలకు పాల్పడిన సంఘటన ఇంకొకటి తెలిసింది.

పోలీసు సమాచారం ప్రకారం: ఘాట్‌కేసర్ గుట్టకు సమీపంలోని మల్లాపురం గ్రామానికి చెందిన వ్యక్తి, ఆ గ్రామంలో వుంటున్న పాలమ్మ, ఆమె భార్య దంపతుల దగ్గరికి వెళ్లి పిల్లలు పుట్టడానికి తన దగ్గర మందులు వున్నాయని, మంత్రం వేస్తానని నమ్మించాడు.

వారిని పూరి పోలిమేర్లకు తీసుకు వెళ్లాడు. అక్కడ పసుపు కుంకుమ తాంబూలం చల్లి తాంత్రికం చేశాడు. వారు స్పృహకోల్పోగానే రు. 1500 విలువగల బంగారు పెడ గంటలు, మంగళసూత్రం, కమలాలు మొదలైనవి తీసుకుని పారిపోయాడు. ఈ దంపతులకు తోడు వచ్చిన వర్తయ్య అనే వ్యక్తికి కూడా ఈ విషం ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ఆగ్రామానికి ఇటువంటి మోసగాళ్లు ఇద్దరు కలసి వచ్చారని, ఒకడు సన్నగా పొడవుగా వచ్చిరాని తెలుగు మాట్లాడుతూ వుంటాడని, అటువంటి వాళ్లు తారసపడగానే తమకు తెలియపరచ వలసిందిగా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మ్యాడ్రిడ్, నవంబరు 17: ఇండియన్ ఎయిర్ లైన్సు ఈ సంస్థ అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సి. పాల్. మిరాతామ ఒక ఏడాది కాలంపాటు విరమించారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు			
దేవుడు చేసిన బొమ్మలు	శాంతి, రీగల్, అంబలి	షోలే	రామకృష్ణ—70
శివుడికి శిక్ష	దిలక్, చిత్రాంజలి	ఏక్ సే బఢ్‌కర్ ఏక్	చిత్రాంతి
ఒక దీపం వెలిగింది	జనంత్, పారడైజ్	నవీనమ్	క్రిష్ణా
మహాత్ముడు	ఫ్లాట్	అర్జున్ పండిట్	టాప్స్
మా దైవం	జగత్	జై సంతోషిమా	పాగర్
మనిషి రోడ్డున పడ్డాడు	సుందర్—70	జంగల్ మే మంగల్	వజన్
భళే దొంగలు	సుందర్—35, రాజ్యశ్రీ	ఉలజన్	రవి తేజమహల్
పెళ్ళికాని తండ్రి	ప్రభాత్, జమీల్	ధర్మాత్మ	లాజమహల్
మహాకవి	వెంకటేశ్, అజంతా	దిల్ దివానా	జియా
గోపుల గోవన్న	కమల్	డాక్టర్ జివాగో	శిరిడీ
పరమానందయ్య శిష్యుల కథ	అలంకార్	ఎన్‌కౌంటర్ ఇన్ డ్రాగన్	శ్రీనివాస—35
తూర్పు—పడమర	సంగం	ది టెన్ కమాండ్‌మెంట్స్	ప్లాజా
భక్త కన్నప్ప	విజయలక్ష్మి	రాబిన్‌సన్ క్రూసో	క్రింలండ్
సిగరుతోటు	శ్రీనివాస (ఉప్పల్)	ది ఇటాలియన్ జాబ్	లైట్‌హౌస్
మన్మథలీల	అప్సర		
సంహార్ణ రామాయణం	సత్య		
బందిపోటు	బసంత్		
అడవాళ్ళు అవసరాలు	స్వప్న		
సుప్రభాతం	శారద		
హిందీ:			
అప్ భీతి	దిలీప్, లత, స్కైలైన్, మధు, ప్రశాంత్, శోభన		
బైరాగి	రాయల్, పటరాజ, అల్కా, శామ్		
పక్కీరా	వజ్రంగ్, మినర్వా		
హేరాఫేరి	ఉజ్వల్, సంగీత్, అశోక		
సీతా ఔర్ గీతా	మీరా		
చుప్ కే చుప్ కే	కల్పన		
లోటి కుడ ఔర్ మకాన్	మనోహర్		
కాగజ్ కే ఫూల్	పాలస		
దోగన్	అశోక్		
పాజ	వోజల్		
నిత్ చారీ	అమృతకృష్ణ—35		

ఉదయంసినిమాలు

తెలుగు:	
ఆకలి రాజ్యం	సుందర్—70
చిట్టిచెల్లెలు	సుందర్—35
పిడుగురాముడు	వెంకటేశ్
పగిలుతోటు	వీ బలే
రవుడీలకు రవుడీలు	పాగర్
సి. ఐ. డి. రాజా	మినర్వా
ఏకవీర	సంగం
జయభేరి	కమల్
కాశ్మీరు బంగ్లాడు	దీపక్
అడుగుజాడలు	అలంకార్
నాసగాళ్ళకు నాసగాడు	రవి
మోహిని భస్మాసుర	బాలాజి
మాంగల్యబలం	ప్రభాత్
భిరంజీవులు	శాంతి
మాట్లలో మాటేక్యం	మీరా
కర్ణ	రాజేశ్వర్
సుజాత	కల్పన
కీలుగుర్రం	శోభన
హిందీ:	
ఇట్ స్యాడ్ కిస్సీ హోతా హై	స్కైలైన్
తీన్ దీవారీ	అశోక్, పటరాజ
ఏక్ బేవారా	ఉజ్వల్
మేరా రంజన్	వజ్రంగ్
కహీ మిథూ	దిలీప్
ఖుషీబా	చిత్రాంతి
జవాని దివాని	ప్రశాంత్
పరిస్ బదిక్షి	అనంత
సైతాన్	బసంత్
ఇంగ్లీషు	
అవర్‌మాన్ ఇన్ జపాన్	లత
నాన్ విత్ ది బ్యాండ్	సంగీత్

సాంగ్లి పసుపు మార్కెట్

సాంగ్లి, నవంబరు 16: అక్కడి పసుపు మార్కెట్‌లో క్వింటాళ్ళు (100 కి.గ్రా.) ఖరీదు వివరాలు

ఫ్లాట్	రు. 408—00
1976 డిసెంబర్ హోవెనింగ్	395—50
అత్యధికం	397—00
అత్యల్పం	391—75
క్లోసింగ్	391—75
మే 1977 హోవెనింగ్	రు. 386—00
అత్యధికం	రు. 386—75
అతితక్కువ	రు. 381—50
క్లోజింగ్	రు. 381—75

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 16:—

వేరుశనగపప్పు	రు. 64—25
వేరుశనగకాయలు	రు. 225—00
పామాయిల్	రు. 1325—00

న్యూయార్క్ కాటన్ మార్కెట్

న్యూయార్క్, నవంబరు 16:

కాటన్ హోవెనింగ్—డిసెంబర్	78.50
క్లోజింగ్	79.04

అజీర్ణం వల్ల మీరు భయపడుతున్నారా?

హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకొని - తిరిగి తినడం ప్రారంభించండి

పి. తె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కలకత్తా 700 002, కలకత్తా 700 001

SAA/CIH/1191

ప్రీమియర్ ట్రాన్సిస్టర్ పాల్కి

అదనపు మీడియంవేవ్ విస్తరణ ప్రత్యేక ఆకర్షణ!

తక్కువగా ప్రత్యేకంగా సాంకేతికంగా చక్కని పనితనంతో ఎక్కువ కాలాల పనితనాన్ని ఇచ్చే ఈ ప్రీమియర్ పాల్కి మీ విలువైన ఓటు మీడియంవేవ్ విస్తరణ ప్రత్యేక ఆకర్షణ. మీ ఇంట్లో రేడియో వినడానికి ఇష్టపడే ఉత్తమ మార్గం. ఈ ప్రీమియర్ పాల్కి ఇప్పుడు ఉన్న రేడియోలన్నిటిలో లేని తక్కువ ధరలో మీ దగ్గరలోని ప్రీమియర్ పాల్కి డీలర్లు వద్ద సులభంగా కొని ఈ విజయాన్ని తెలుసుకోండి!



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భారీ ప్రాజెక్టుల శాఖ

నాగార్జునసాగరు కాలువల డివిజను నెంబరు-I

బీమకుర్తి (ప్రకాశం జిల్లా)

టెండరు నోటీసు No.5/76-77-Division No.DB/HD/W14/633MDt.8-11-76

(1) ఈ దిగువనుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు ఈ క్రిందనుదహరించిన విధముగా రిజిస్టర్డు కాంట్రాక్టర్ల వద్దనుండి నాగార్జునసాగరు కెనాల్సుడివిజనునెంబరు-I ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బీమకుర్తి వారిచే బీమకుర్తిలోగల వారి ఆఫీసునందు తే 22—12—76 సాయంత్రము 4—00 గంటలవరకు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు నాగార్జునసాగరుకెనాల్సు డివిజనునెంబరు-I ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే తెలుపబడును.

(2) టెండరుఫారములకొరకు దరఖాస్తులు తే 14—12—76 సాయంత్రము 5—30 గంటల వరకు తీసుకొనబడును. ఆతరువాతవచ్చు దరఖాస్తులు పరిగణింపబడవు.

(3) టెండరుఫారములు ఒక్కొక్కదానికి సంబంధించిన ఒక్కొక్కసెట్టుకు అమ్మకపువన్నుతోసహా క్రిందనుదహరించినవిధముగానిర్ణయించి నాగార్జునసాగరు కెనాల్సు డివిజను నెంబరు-I ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఆఫీసునుండి తే 16—12—76 వ మంది 18—12—76 వ ఆఫీసుపనిచేయు దినములలో ఆఫీసువేళలందు పొందవచ్చును. టెండరుఫారములు తే 18—12—1976 సాయంత్రము 5—0 గంటల తరువాత యివ్వబడవు. ఈసొమ్ము ఎట్టిపరిస్థితులలోను తిరిగియివ్వబడదు. టెండరుఫారములు పోస్టుద్వారా ఎట్టిపరిస్థితులలోను పంపబడవు.

(4) టెండరుఫారముల ఖరీదు పే ఆండ్ ఎక్కౌంటంట్సుఆఫీసరు నాగార్జునసాగరుప్రాజెక్టు ఒంగోలువారిపేర స్టేటుబ్యాంకులవద్ద హైదరాబాద్‌లోగానిచెల్లించి సదరుక్రాసుచేయబడిన డిమాండు డ్రాఫ్టుమ టెండరు ఫారము కొరకు సంపదరఖాస్తుతో పంపవలయును.

(5) ప్రభుత్వమువారు సన్నయించిన ఫారములోనే టెండర్లుయివ్వవలయును. సకాలములో చేరని మరియు నిర్లక్ష్యంచబడిన మీరకు ధరావత్తుసొమ్ము జతపరచని టెండర్లు నిరాకరించబడును.

(6) నాగార్జునసాగరుప్రాజెక్టు సీఇంజనీరుగారివద్ద రు. 50,000 లంపసం డిపాజిట్టుచేసి నిర్ణీతమైన బాండు వ్రాసికూడా హైదరాబాదులో దరఖాస్తులో 2/3 వంతు మాత్రమే చెల్లించవచ్చును.

(7) ఏ టెండరునైనను లేకఅన్నిటెండర్లను ఎటువంటి కారణమును చూపకయే నిరాకరించివేయుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాగార్జునసాగరుకెనాల్సుడివిజను నెంబరు-I మీకుర్తివారు కలిగియున్నారు.

క్రమ సంఖ్య	పని వివరము.	కాంట్రాక్టు ధరావత్తు	అగ్రిమెంటు నంతరము చేయునపుడు భద్రపరచిన బ్యాంకుగ్యారంటీ	కాంట్రాక్టు కాల పరిమితి	టెండరు పెడ్యూలు ఖరీదు	రిజిస్టర్డు కంట్రాక్టరు క్లాసు
1	2	3	4	5	6	7	8
1.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ మీమకుర్తిలో తాత్కాలికమైనటువంటి ఇ ఇ టైపుక్వార్టర్లు కట్టుటకు (బ్లాకు 2)	రూ. ఎల్.ఎస్ 380	రూ. 250	3 నెలలు	10.50	టూ.సై. 4 అప్పైతరగతులవారు
2.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ మీమకుర్తిలో తాత్కాలికమైనటువంటి 2 ఎ ఇ టైపు క్వార్టర్లు కట్టుటకు.	ఎల్.ఎస్ 560	370	3 నెలలు	10.50	4వతరగతి అప్పైవారు
3.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ మీమకుర్తిలో తాత్కాలికమైనటువంటి 3 బ్లాకులు ఒక్కొక్కటి రెండు యూనిట్లలో ((గూపు3) 'ఏ' టైపు క్వార్టరు కట్టుటకు ((గూపునెంబరు3)	ఎల్.ఎస్ 1180	790	4 నెలలు	10.50	3వతరగతి అప్పైవారు
4.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ మీమకుర్తిలో తాత్కాలికమైనటువంటి 3 బ్లాకులు ఒక్కొక్కటి రెండు యూనిట్లలో ((గూపు 4) 'బి' టైపు క్వార్టరు కట్టుటకు.	ఎల్.ఎస్ 1180	790	4 నెలలు	10.50	3వతరగతి అప్పైవారు
5.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ మీమకుర్తిలో తాత్కాలికమైనటువంటి 2 బ్లాకులు ఒక్కొక్కటి రెండు యూనిట్లతో ((గూపు 3 బి) టైపు క్వార్టర్లు కట్టుటకు.	ఎల్.ఎస్ 540	360	3 నెలలు	10.50	4వతరగతి అప్పైవారు
6.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ మీమకుర్తిలో తాత్కాలికమైనటువంటి 1 బ్లాకు 6 యూనిట్లతో సి టైపు క్వార్టరు కట్టుటకు.	ఎల్.ఎస్ 570	380	3 నెలలు	10.50	డిటో
7.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ మీమకుర్తిలో తాత్కాలికమైనటువంటి 1 డివిజను ఆఫీసు (నెంబరు 2) కట్టుటకు.	ఎల్.ఎస్ 1140	760	4 నెలలు	10.50	3వతరగతి అప్పైవారు
8.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ మీమకుర్తిలో 3 తాత్కాలికమైన సబ్‌డివిజనుఆఫీసులుకట్టుటకు	ఎల్.ఎస్ 840	560	3 నెలలు	10.50	డిటో
9.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ మీమకుర్తిలో తాత్కాలికమైనటువంటి 1స్టోరు షెడ్ కట్టుటకు	ఎల్.ఎస్ 1160	770	4 నెలలు	10.50	డిటో
10.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ మీమకుర్తిలో 2 బ్లాకులు ఒక్కొక్కటి 5 యూనిట్లలో తాత్కాలికమైనటువంటి డార్మెటరీ టైపు క్వార్టరు 'ఏ మరియు బి' టైపు క్వార్టర్లకు అర్హతగల వారికి కట్టుటకు.	ఎల్.ఎస్ 930	620	4 నెలలు	10.50	3వతరగతి అప్పైవారు
11.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ మీమకుర్తిలో 14 యూనిట్లు తాత్కాలికమైనటువంటి డార్మెటరీ టైపు క్వార్టర్లు సి టైపుక్వార్టరు అర్హతగల వారికి కట్టుటకు.	ఎల్.ఎస్ 870	580	4 నెలలు	10.50	డిటో
12.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ కాప్సులులో 1 తాత్కాలికమైనటువంటి I "ఎ, బి" టైపు క్వార్టరు కట్టుటకు.	కె. 2 290	190	3 నెలలు	10.50	డిటో
13.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ కాప్సులులో తాత్కాలికమైనటువంటి 5 యూనిట్లు 'ఏ' టైపు క్వార్టర్లు కట్టుటకు.	ఎల్.ఎస్ 1020	680	4 నెలలు	10.50	డిటో
14.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ కాప్సులులో తాత్కాలికమైనటువంటి I యూనిటు 'బి' టైపు క్వార్టరు కట్టుటకు.	కె. 2 140	95	3 నెలలు	10.50	4 అప్పైతరగతులవారు
15.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ కాప్సులులో తాత్కాలికమైనటువంటి 8 యూనిట్లు 'సి' టైపు క్వార్టర్లు కట్టుటకు.	ఎల్.ఎస్ 750	500	3 నెలలు	10.50	డిటో
16.	నాగార్జునసాగరు కెనాల్సు కాలనీ కాప్సులులో తాత్కాలికమైనట్టి 1 సబ్ డివిజను ఆఫీసు కట్టుటకు.	కె. 2 270	180	3 నెలలు	10.50	డిటో

(సం.) జి. సుబ్బారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
యస్. యస్. పి. డివిజను నెం. 1. బీమకుర్తి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయం, బి. & పి. డి. నీటిపారుదల విభాగము, అనంతపూరు.

టెండరు నోటీసు నెం. 4855M తేది 8-11-76

ఈ క్రింద తెలియపర్చిన పనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సూపరింటెండింగ్ ఇంజనీర్, నీటిపారుదలవిభాగము, అనంతపూరు వారిచే తేది 3—12—76 సా. 3.00 గంటల వరకు టెండర్లు స్వీకరించి అదేరోజు సా. 3.30 గంటలకు హాజరైన టెండరర్ల లేక వారిచే గుర్తింపబడిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

నెం.	పనిపేరు	టెండరు పెట్టునపుడు నిర్బంధింపవలసిన ధరావతు 1½%	అగ్రిమెంటుప్రామకొను సమయంలోచెల్లించవలసిన అదనపు సెక్యూరిటిడిపాజిటు 1% బ్యాంకుగ్యారంటీ రూపంలో	పూర్తి చేయవలసిన కాలము	కంట్రాక్టు విభాగము	తరగతి	టెండరు పెడ్యూళ్లకు దరఖాస్తులు స్వీకరించు ఆఖరుతేది	పనిరోజులలో పని చేయలేని టెండరు పెడ్యూలు తిరిగియిచ్చు కాలము
1	2	3	4	5	6	7	8	9
1.	అనంతపూరుజిల్లా ధర్మవరం తాలూకా, పోతుకుంటగ్రామం నందిపకడివ దేశాయిపల్లి కుంటకు పునరుద్ధరించుట	రు. 1650 (ఒకవెయ్యిఆరువందల యాభై రూపాయలు మాత్రం)	రు. 1100 (ఒకవెయ్యి ఒకవంద రూపాయలు మాత్రం)	6 నెలలు	ఎల్.ఎస్	3వతరగతి అప్పైవ	23.11.76	26.11.76నుండి 29.11.76వరకు

(1) టెండరు పెడ్యూళ్లను ప్రతి దరఖాస్తుతోను, పై తెలిపిన తరగతులలో రిజిస్టరు అయినట్టి తగిన రుజువునుజతపర్చవలెను.
(2) టెండరు పెడ్యూళ్లను ప్రతిదరఖాస్తుతోను ఈ దిగువపేర్కొన్న విధంగా రెండు చోటులను టెండరు పెడ్యూళ్లఖరీదుకు జతపర్చవలెను.
(ఎ) రు. 40 (నలభైరూపాయలు మాత్రం) హెడ్‌లన్ అకవుంటు "882 Cash remittances and adjustments between offieers rendering Accounts to same A. G. P. W. D. III O. R. to the credit of Eueeutive Engineer, I & P. D. Ananta. pur Divison, Anantapnr towards of cost of schedules.
(బి) రు. 1.70 (ఒకరూపాయ డెబ్బయి పైసలుమాత్రం) అను హెడ్‌లన్ అకవుంటు "070 జనరల్ సేల్సుటాక్సు క్రింద సేల్సుటాక్సుకు చెల్లించవలెను.
(3) ఏ కారణముచేతనుకూడ టెండరునైనను తిరస్కరించే హక్కు సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారు రిజర్వు చేసుకొని యున్నారు. టెండరు పెడ్యూలు పెట్టి తరిస్థితులలో తిరిగి చెల్లింపబడదు. టెండరు పెడ్యూళ్లను ఈ ఆఫీసు నుండి స్వయంగాకాక తగుగుర్తింపుకలిగిన ప్రతినిధుల ద్వారా పంపుట: వలెను.
(4) టెండరు పెడ్యూళ్లు పోస్టులో పంపబడవు.

(సం.) ఎం. కె. లోడి,
సూపరింటెండింగ్ ఇంజనీర్, బి అండ్ పి. డి.
బిగేషన్ సర్కిల్, అనంతపూర్.



పత్రికా సంపాదకునిపై కేసు రద్దు: కరుణానిధిపై ఆరోపణ

న్యూఢిల్లీ, నవంబరు 17 : సర్కారియా కమీషన్ మంగళవారంనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిపై 16 ఆరోపణ తమిళనాడు ప్రభుత్వ న్యాయవాది శ్రీ ఎస్. ఎం. నాసూ మరియు పదిమందిని విచారించడం ప్రారంభించింది.

"బ్రాడ్వే ప్లాజా"పంపాటకుడూ న్యాయవాది ఆనన్ తాను గ్రహించినవున్నవాలను మా ఇల్లో పాట్యపుస్తకాలుగా విరాయించవలసిందుకు అధికారులను నిర్దేశించాడు. అందుకుగాను ఆయన సంస్థను "బ్లాక్‌లిస్టు" చేయమని ఉత్తర్వు జారీ అయింది. కాని ముఖ్యమంత్రి కరుణానిధి ఇతర "గుమస్తాలాల" పేర ఆ కేసును ఉపసంహరించేట్లుగా ఆదేశాలు ఇచ్చారు. 1969 లో ఇది జరిగింది. తంజావూరు కలెక్టరు ఎ.పి.ఆంటోని, ఆయన తండ్రి ఎ. ఎ. పర్గీస్ (మాజీ ప్రధాన కార్యదర్శి)లను అపఖ్యాతి పాలుజేసి పరిరంగ్ వ్యాపారాన్ని ప్రచురించాడని నాసూ మరి తెలిపారు.

మద్రాసునగర కౌలుదారుల రక్షణచట్టాన్ని, ఒకవ్యక్తి లాభంకోసం సవరించినట్లు చేయబడిన ఆరోపణ విచారణ సందర్భంగా ఇరువురు పార్టీలను హాజరు పంచవలసిందిగా కమీషన్ ఆదేశించింది.

నగరంలో మధ్యంటు రోడ్డుపై వున్న గ్లోబ్ థియేటర్ స్థలం గురించి ఆ స్థలం కౌలుకు తీసుకున్న వరదరాజ పిళ్లేకు, స్థలం యజమానికి తగాదా వచ్చింది. కౌలుకాలం ముగిసిన పిదప స్థలాన్ని 1972 ఫిబ్రవరి 18లోగా యజమానికి అప్పగించవలసిందిగా సుప్రీంకోర్టు ఉత్తర్వు చేసింది. ఆ ఉత్తర్వును మమ్ము చేసేందుకు చట్టాన్ని సవరించడం అవసరమయింది. పిళ్లే ద్రవిడ కజగం సభ్యుడు. అందువలన కరుణానిధి, రెవెన్యూ మంత్రి కొంత డబ్బు చాటుగా వసూలుచేసి పాడావిడిగా చట్టాన్ని సవరించారని ఈ ఆరోపణ.

ఈ ఆరోపణపై అడిషనల్ సొలిసిటర్—జనరల్ శ్రీ వి. పి. రామన్ తమ వాదన కొనసాగించారు.

'ఈ సవరణ ఒకే వ్యక్తికోసం చేశారని ఎందుకనుకోవాలి? అందరికీ లాభిస్తుంది గదా?' అని కమీషన్ ప్రశ్నించింది. ఏనాయినా డబ్బు స్వయంగా అందజేసిన పిళ్లే కుమారుని సాక్ష్యం గమనించవలసి వుంది వ్యాఖ్యలు. ఈ కారణంగా నే సాక్ష్యాలు, వరదరాజ పిళ్లే మిత్రులు అయిన జపీర్, వాగమయ్యలను ఈ నెల 27న తేదీన హాజరు పరచాలని కోరారు. వారిద్దరినీ ప్రశ్నించాక తమ మళ్లీ వాదన వినిపిస్తానని శ్రీ రామన్ తెలియజేశారు.

వేరుశనగ ఎగుమతిపై సుంకం హెచ్చింపు

న్యూఢిల్లీ, నవంబరు 16 : అంతర్జాతీయ మార్కెట్లలో వేరుశనగ ధరలను దృష్టిలో పెట్టుకొని, వేరుశనగ ఎగుమతిపై సుంకాన్ని పెంచడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. వేరుశనగ పప్పుపై ఎగుమతి సుంకం టన్నుకు రు. 800 నుంచి రు. 1500 వరకు, వేరుశనగకాయలపై ఎగుమతి సుంకాన్ని టన్నుకు రు. 600 నుంచి రు. 1125 లకు పెంచారు.



ఇప్పుడు నీలం డెట్ కూడ!



— ఆరెంజ్ ప్యాక్‌లో

క్రొత్త ఫార్ములా డెట్, అత్యంత శక్తివంతమైన ఉతికే పౌడర్, ఇప్పుడు నీలం మరియు తెలుపు రంగులలో లభిస్తుంది. మీకు నచ్చిన దానిని ఎంచుకోండి. తెలుపు లేక నీలం డెట్, అదే అత్యుత్తమ గుణము గల ఉతికే పౌడర్. దీనిలో అమిత శక్తి, అదనపు నురుగు, తాజా సువాసన గలదు.

జ్ఞాపకముంచుకోండి, కేవలము డెట్ రెండు విధాలుగా లభిస్తుంది—తెలుపు మరియు నీలం. మీరు ఎంచుకోవలెను.

దివ్యమైన తెలుపు, డెట్ యొక్క తెలుపు

Shilet-DM 28/76 Td.

ఫ్రెషన్ రిఫ్రెషా. దూరమైనా, మీడియం-వేవ్‌గాని, షార్ట్‌వేవ్‌గాని. స్పష్టమైనగా దృఢముగా వినుటకు కావాల్సిన మీడియంవేవ్ బ్యాండ్ విభజనగలిగిన 3 బ్యాండ్ల 7 ట్రాన్సిస్టర్లు గల

ఎల్లోరా ట్రాన్సిస్టర్ పైలెట్ డీలక్స్

రు 147/-



ఎల్లోరా
ట్రాన్సిస్టర్లు మీ సొమ్మును ఆదా చేయును.....

KRISHNA—SUVARNA

ఉత్తమనటుడు అత్యుత్తమంగా నటించిన ఉత్తమ చిత్రం!

50 వ రోజు

విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్

బుర్రకథ

నిర్మాత టి. త్రివిక్రమరావు బి.ఎ (ఆనర్స్)

దర్శకత్వం టి. కృష్ణ బి.ఎ



లక్ష్మి పిలిమ్స్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna. Phone: 36992 & 35867.